ప్రజాజ్యోతి
మంగళవారం । 30 । ఏప్రిల్ । 2024
ఖమ్మం

# ఖమ్మం ప్రజా భవన్ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:



ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, దేశ ఆస్తులను, ప్రజలను కాపాడేందుకు యువ నేత రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారు. ఈ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు ఆయన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. దేశంలో సంపద, వనరులను జనాభా సంఖ్య కు అనుగుణంగా పంచాలనేది రాహుల్ గాంధీ లక్ష్యం అని, క్రోనీ క్యాపిటలిస్టులు అంబానీ, అదానీ వంటి

మిగతా 5లో

# రాష్ట్రంలో భయంకర అనిశ్చితి...

## మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు

**-అప్పుడు వరికోతలు - ఇప్పుడు కరంట్ కోతలు...**

**-రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలంటే బిఆరెస్ కు శక్తి కావాలి...**

**-గోదావరి, కృష్ణ ను తన్నుకుపోతామంటున్నరు...**

**-బిజేపికి 200 గగనమే...-కాంగ్రెస్ కు ఓట్లే ముఖ్యం**

**- ప్రజల సమస్యలు గాలికే...**

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి



బిజేపి వేసే ఓట్లు గోదారిలోకే పోతాయని, కాంగ్రెస్ కు వేస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు చూస్తున్నారని బిఆరెస్ అధినేత కేసిఆర్ అన్నారు... పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మ్మం జిల్లాపరిషత్ కూడలిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు... కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు 4నెలలకే కాంగ్రెస్ చేతిలో వెలవెల పోయిందన్నారు...మూడున్నర కోట్ల టన్నుల వడ్లు పండించిన తెలంగాణ పంజాబ్ తో పోటీ పడిందని, ఆ వడ్లు రైతుల వద్దనుండి కొనక పోతే డిల్లీలో ధర్నా

మిగతా 7లో

# పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి రఘురాం రెడ్డి ప్రచారం

**- ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఓట్ల అభ్యర్థన - కదిలొచ్చిన వామపక్ష నాయకులు**

ఖమ్మం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

సీపీఐ, సీపీఎం బలపర్చిన ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్



జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ప్రచారం చేశారు. అక్కడ హమాలీలు, వ్యాపారులు, రైతులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు వెన్నంటి ఉండి..యార్డు మొత్తం తిప్పారు.

మిగతా 3లో

# మీతోనే ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటా.. నామ

**- మీ బిడ్డను ఆశీర్వదించండి - పార్టీలకతీతంగా పని చేశా**

**- నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు**

**-ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్‌లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**

ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి



నేను ఖమ్మంజిల్లా రైతు బిడ్డను... మీ వాడిని.. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి... ఈ జిల్లాలోనే రూ 3 లకు రోజు కూలీగా పని చేసినోడిని... మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్‌డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి, కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు.జిల్లాలో 1986లో మొట్ట మొదటిసారిగా గ్రానైట్ ఫ్యాక్టరీ పెట్టి, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు

మిగతా 2లో

# ఖమ్మం జిల్లాకు చేరుకున్న ఝూరఖండ్ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ బృందం

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి



ఝూరఖండ్ రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖల డైరెక్టర్ కుమార్ తారాచంద్ నేతృత్వంలోని బృందం తెలంగాణ రాష్ట్రంలో సాగు బాగు ప్రాజెక్ట్ అధ్యయన నిమిత్తం పర్యటిస్తున్నది. పర్యటనలో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లాకు చేరుకున్న బృందం, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌ను కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్లో కలిసినారు. ఈ సందర్భముగా వ్యవసాయ, ఉద్యానవన రంగంలో చేపడుతున్న చర్యలు, సాగు బాగు ప్రాజెక్ట్ అమలు గురించి బృందానికి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బృందంలోని అధికారులు ఝూరఖండ్ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి, సలహాదారు ప్రదీప్ కుమార్ హజారే, ఝూరండ్ రాష్ట్ర కార్యదర్శి ఓ.ఎస్.డి. అభినవ్ మిశ్రా, ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, డిజిటల్ గ్రీన్ ప్రాజెక్ట్ మేనేజర్లు జ్యోతి, యశోద, అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుని విజయానికి
## పాస్టర్ కౌన్సిల్స్ ప్రత్యేక ప్రార్ధనలు

సత్తుపల్లి, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:



పట్టణ పరిధిలోని గార్డెన్స్ లో నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ ,తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గముల ఫాస్టర్స్ నేషనల్ క్రిష్టియన్ కౌన్సిల్ ,పొలిటికల్ వింగ్ అలవాలా కరుణాకర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ అవగాహనా సదస్సు కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి విజయానికి యేసు ప్రభువు అండగా ఉండాలని భారీ ఆధిక్యత అనుగ్రహించాలని ఆసిస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి,అశ్వారావుపేట ఫాస్టర్స్, పాల్గొన్నారు.

# క్రైస్తవులు ఐక్యంగా ఉండండి
## క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

కల్లూరు ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని ఎటువంటి భేదాలు లేకుండా నడుచుకోవా లని తెలంగాణ క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. సోమవారం కల్లూరులో ఎన్ ఎస్పి నందు బెతేస్తా



ప్రార్థన మందిరం లో ఏబిసిసి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ క్రిష్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌ను ఏబిసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్,ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు నిర్మల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవ సమస్యల పరిష్కారం కై తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి క్రైస్తవులకు వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందేలా తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులు ఎటువంటి తారతమ్య భేదాలు లేకుండా అందరూ ఏకతాటిపై ఉండి క్రీస్తు ప్రేమను ప్రకటించాలని ఆయన కోరారు. దైవజనులు టీ నిర్మల్ కుమార్ జన్మదినంను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబిసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ ఎనోష్ కుమార్ క్రైస్తవుల పట్ల ఉన్న పలు విషయాలు ఆయనతో చర్చించి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు వాటిపై సానుకూలంగా స్పందించి తప్పకుండా వాటిని పరిధిలోకి తీసుకొని పరిశీలిస్తానని అన్నారు. కార్యక్రమంలో దైవ జనులు బిషప్ ప్రియనార్డ్, పాస్టర్ రమేష్,ఏబిసిసి మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి దేవిడ్ రాజు,మండల అధ్యక్షులు టి. ఎబినేజర్,మండల ఉపాధ్యక్షులు జాన్ పరంజ్యోతి,సుందర్ రాజు, తల్లాడ మండల అధ్యక్షులు కెనడి రాజు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎన్నికల పరిశీలకులు ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్

బోనకల్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:



ఖమ్మం జిల్లాలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాకు ప్రత్యేక పోలీస్ అధికారిగా నియమించిన ఐపిఎస్ చరణ్ జిత్ సింగ్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఎలక్షన్ కోడ్ నియమావళి అమల్లోకి వచ్చిన అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదు చేసిన పలు రికార్డులను పరిశీలించారు.ఎలక్షన్ కోడ్ పూర్తి అయ్యేవరకు కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అవినాశ్,మధిర సిఐ మధు, ఎస్సై కె మధు బాబు ఉన్నారు.

# మీతోనే ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటా.. నామ

(మొదటి పేజీ తరువాయి)



కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వర రావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కొట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్లను ఉపసంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థులు వీరే

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :

నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం మ. 3.00 గంటల వరకు ఉండగా ఖమ్మం పార్లమెంటు పరిధిలో 6 గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ లు ఉపసంహరించుకున్నారు. 1. సోమగాని నరేందర్ 2. మారం వెంకట రెడ్డి 3. తండు ఉపేందర్ 4. పోట్ల నాగేశ్వరరావు 5. లింగం కృష్ణ 6. ఓడిత్యా వినోద ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరించగా 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 26న చేపట్టిన స్క్రూటినిలో 4 గురి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 41 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు. కాగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ తుది రోజున 6 గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ బరిలో 35 మంది ఉండగా, ఇందులో 4గురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు వున్నారు.

# విదేశీ విద్య స్టడీ సెంటర్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన నామ నాగేశ్వరరావు

ఖమ్మం ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి




ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు చేతుల మీదుగా విదేశీ విద్యకు సంబంధించిన ' మై డ్రీమ్ అబ్రాడ్ ' స్టడీ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. పేద వర్గాలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలని, ఖమ్మం లో ఇందుకు సంబంధించి స్టడీ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులను ఈ సందర్భంగా నామ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ యజమాని పెద్దప్రోలు మధుకుమార్, నామ భవ్యతేజ, సాయిరామ్, రావులపల్లి అవినాష్, సరిపూడి గోపీ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చకండి

## వాతావరణ కాలుష్యాన్ని నివారించండి

## మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరితా



బోనకల్, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:

మండల పరిధిలో మొక్కజొన్న,వరి పంట కోతల అనంతరం మిగిలిన పంట అవశేషాలను కాల్చకుండా, నేలలో కలియ దున్నడం ద్వారా అని రైతులకు క్షేత్ర స్థాయిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సర్వసుద్ది సరితా రైతులకు తెలియజేసారు. మొక్కజొన్న, వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నేలకు మేలు చేసే క్రిమికీటకాలు నశించడమే కాదు, భూమిలో సారం తగ్గిపోవడం, వాయు కాలుష్యం పెరిగిపోవడం లాంటి నష్టాలు కలుగుతున్నాయి.ముఖ్యంగా ఎండ కాలంలో అవశేషాలు కాల్చివేయడంతో భారీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్నిసార్లు విలువైన ఆస్తులు, మూగజీవాలు అగ్నికి బలవుతున్నాయి.విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. దిగుబడి పోతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోపగడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయి. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గవుతున్నాయ అన్నారు.

# ఉపాధి హామీ కూలీ రేట్లను పెంచాలి

## పని ప్రదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

కారేపల్లి,ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

ఉపాధి హామీ కూలీలకు తగిన భద్రతను కల్పించి, దినసరి వేతన రేట్లు పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావులు డిమాండ్ చేశారు.సోమవారం సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఉపాధి హామీపనులు చేస్తున్న పని ప్రదేశాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విపరీతమైన ఎండల దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేసి,మంచి నీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు.పేస్లిప్ అందించి,ప్రతి వారం బిల్లులను చెల్లించాలని తెలిపారు. అర్హులందరికీ సంవత్సరానికి రూ.12000 వెంటనే చెల్లించి,కూలీలందరికీ కూలి బంధు ఏర్పాటుతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని సింగరేణి మండలం ఎంపీడీవో జి. సురేందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలోఅఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షులుగుగులోతు తేజ నాయక్,మండల నాయకులుతాటిపాపారావు,రావుల నాగేశ్వరావు,ధరావత్ సక్రు నాయక్,కోయిల శ్రీనివాసరావు,వేములపల్లి వీరన్న,కోయిల ఉపేందర్,కావేటి ఎంకన్న,చీమల నారాయణ కోయిల ఊసెయ్య,కాప ప్రసాదు,చీమల పుల్లయ్య,నాలినాగమ్మ,సుజాత, కౌసల్య, భవాని,తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి రఘురాం రెడ్డి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ అందుబాటులో ఉండి, పాలన సాగిస్తానని తెలిపారు.పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. భారీ మెజారిటీ అందించి..విజయ ఢంకా మోగిద్దామని అన్నారు. కామ్రేడ్లమంతా మీ వెంటే.. అని సీపీఎం సీనియర్ నాయకులు యర్రా శ్రీకాంత్ కోరారు. పెవిలియన్ గ్రౌండ్ లో.. రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం ఉదయం వాకర్లతో మాట్లాడారు. హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మనుకొండ రాధా కిషోర్, నాయకులు జొన్నలగడ్డ రవి, దీపక్ చౌదరి, ఎండీ.ముస్తఫా, జ్యోతిర్మయి, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసమే బిజెపి ఎస్ సీ వర్గీకరణ డ్రామా

## -దళిత , గిరిజన రాష్ట్రపతులను దేవాలయ గేట్లు బిజెపి తాకనివ్వలేదు - రాహుల్ గాంధీనీ ప్రధాని చేయాలి

## -ఖమ్మం ఎంపీ అభ్యర్ధి రఘురాంరెడ్డి ను భారీ మెజార్టీ తో గెలిపించాలి -మాదిగలు అంతా కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉన్నారు

## -కాంగ్రెస్ నేత డాక్టర్ కోటా రాంబాబు , తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ




ఖమ్మం ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి , కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు , తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ లు అన్నారు . సోమవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కోట రాంబాబు , కోరిపల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కాకుండా అడ్డుకున్న బిజెపి ప్రస్తుతం వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేసేందుకు డ్రామాలాడుతుందని విమర్శించారు . బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత లేదని రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వమని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు . బిజెపి నర్ర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉంటుందని దళితులు , మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు బిజెపికి ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు . పెట్రోల్ , డీజిల్ , గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలని ఆయన కోరారు . కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు . ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ , రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ ను మోసం చేసిన కేసీఆర్ కు ఓట్లు ఎవరు వేయొద్దని అన్నారు . రాజ్యాంగాన్ని మారుస్తాననీ , రిజర్వేషన్లు తీసివేసేందుకు కుట్ర చేస్తున్న బిజెపిని ఓడించి రాహూల్ గాంధీ నీ ప్రధాన మంత్రి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య , కొక్కిరేణి ఎంపీటీసీ అంబేద్కర్ , బొబ్బిల్లపాటి బాబురావు , సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ , మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ , సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ , పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ , వైరా నియోజకవర్గ ఇన్చార్జి నంద్ర వెంకన్న మాదిగ , మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు




వెంకయ్య బాబు మాదిగ , ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ , రూరల్ మండలం అధ్యక్షు డు జంగం వెంకయ్య మాదిగ, కూసుమంచి మం డలం అధ్యక్షులు చిన్న భద్ర య్యా మాదిగ , యూత్ కాంగ్రెస్ నాయకులు దేవం కొండ రాజీవ్ గాంధీ , మేకల రమేష్ , రత్నబాబు , ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పేరుతో చెరువు మట్టి అనుమతులు

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టి తరలింపు

## పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

బోనకల్, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి:

ప్రభుత్వం నిబంధన పక్కన పెట్టి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి కొందరు మట్టి వ్యాపారస్తులు వారి ఇష్టానుసారంగా ప్రభుత్వ అధికారుల నుంచి రైతుల పేరుతో అనుమతుల తీసుకోని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టిని యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు.మండలంలోని రావినూతల, ఎద్దబీరవల్లి, మరికొన్ని గ్రామల చెరువు మట్టిని 20 రోజుల నుండి విచ్చలవిడిగా చెరువులో గోతులు పెడుతూ ట్రాక్టర్ల



సహాయంతో మట్టిని వేరొక ప్రాంతానికి తరలించి డబ్బులను వెనకేసుకుం టున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం కొంతమంది ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో మట్టి వ్యాపారస్తులు అధికారులతో మధ్య ఏదైనా ఒప్పందం కుదిరిందా.. అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

### రైతుల పేరు చెప్పి మట్టి తరలింపు...

మట్టి వ్యాపారస్తులు ఎవరికైతే మట్టి అవసరం ఉంటుందో వారిని గుర్తిస్తారు. దూరాన్ని బట్టి రేటును ఫిక్స్ చేసుకుంటారు. ట్రాక్టర్‌కు ఒక రేటు మాట్లాడుకుంటారు. ఆ తర్వాత మట్టిని వారికి తోలు తారు.ఎవరైనా వచ్చి అడిగితే రైతుల పేరు చెప్పి మట్టిని తరలిస్తామని చెబుతారు. చెరువు మట్టిని రైతులు తోలుకునేందుకు ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది .దీనిని కొందరు సాకుగా చూపుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు వందల టిప్పుల్లో మట్టిని తరలిస్తు ప్రతి ఒక్కరూ మట్టి వ్యాపారం చేస్తూ రైతుల పంట పొలాలకు అని చెబుతూ ఒక మట్టి దందాను నడిపిస్తున్నారు. వాస్తవానికి కొంతమంది రైతులకు మట్టిని తోలుతున్న పక్కన గల వారి ద్వారా వారు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

### ఇష్టానుసారంగా తవ్వకాలు..

చెరువు మట్టిని తరలించేందుకు వ్యాపారస్తులు జేసీబీలు, క్రేన్లు సహాయంతో వారికి అనుకూలమైన ప్రదేశాన్ని గుర్తించి అక్కడ గోతులు తవ్వి మట్టిని తీసి ట్రాక్టర్ల సహాయంతో మట్టిని మరొక చోటకు తరలిస్తున్నారు. ఈ ట్రాక్టర్ డ్రైవర్లు అధిక ట్రిప్పులు పడాలనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో నడుపుకుంటూ వెళు _న్నారు. ఈ మట్టిని తరలించే ప్రాంతానికి వెళ్లాలంటే ప్రధాన రహదారిపై వెళ్ళాలి.ఈ రహదారిపై నిత్యం అనేక వాహనాలు తిరుగుతుంటాయి. ట్రాక్టర్లు తిరగడం వలన ఆ మట్టి ట్రాక్టర్ల ట్రాలీ నుంచి రోడ్డుపై పడటం అలాగే ట్రాక్టర్ తిరగడం వలన దుమ్ము ధూళి పడి ఆ రోడ్డుపై వెళ్లే వాహన దారులు తీరు ఇబ్బందులకు గురవుతున్నారు.

### గుంటలు లోతుగా పెట్టడం వల్ల ప్రమాదం..

ప్రస్తుతం చెరువులు పూర్తిగా ఎండిపోవడంతో చెరువు మట్టిని ఇష్టానుసారంగా గుంతలు పెట్టి మట్టిని ఎత్తడం జరుగుతుంది. ఇలా చేయడం వలన చెరువులో నీళ్లు చేరితే అందులో ఎక్కడ గుంటలు ఉన్నాయో అర్థమయ్యే పరిస్థితి ఉండదు. అలాగే మత్య సొసైటీ సభ్యులు చాపలు పోసి మళ్లీ వాటిని పట్టాలన్న ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇలా చేయడం వల్ల పశువులు నీళ్ళకు వెళ్లి ఆ గుంటలో పడే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటిని ఆలోచించకుండానే వ్యాపారస్తులు వారి స్వలాభం కోసం ఇలా మట్టిని గుంటలు పెట్టి మరి ఎత్తడం జరుగుతుంది.

### పట్టించుకోని మండల అధికారులు

మండల పరిధిలో చెరువుల నుంచి మట్టి తోలేందుకు అనుమతులు కొంతమంది తీసుకుంటున్నారు.మరి కొంతమంది మాత్రం ఎటువంటి అనుమతుల లేకుండా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు పోలీసులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన వారు ఏ మాత్రం సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం పట్ల పిర్యాదు దారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈరోజు మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు తనకు తెలియదని వెంటనే అధికారులను పంపించి ఆపివేస్తామన్నారు. ఇదే విషయమై స్థానిక ఇరిగేషన్ డీఈ తమ్మరపు వేంకటేశ్వర్లు వివరణ కోరగా రైతుల పేరుతో మట్టిని వేంచర్లకు తోలితే వారి అనుమతుల రద్దు చేస్తామని అన్నారు అని కానీ ఎక్కడా అలా చేసిన దాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు.

---

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష

# విడుదలైన నిధులకు తక్షణమే పనులు పూర్తి చేయాలి

## ఎంపీడీవో, జి. సురేందర్

కారేపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :

సింగరేణి మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలకు విడుదలైన నిధులకు సంబంధించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో జి. సురేందర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంఈఓ జయరాజు అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనుల తీరుపై జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో గల 44 పాఠశాలలకు 25 వేల రూపాయల చొప్పున మౌలిక సదుపాయాల కొరకు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఆ నిధులతో పాఠశాలలకు టాయిలెట్స్, క్లీనింగ్, కలర్స్, స్వల్ప మరమ్మతులు వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా మే 13వ తేదీన జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న పాఠశాలలకు మౌలిక సదుపాయాలు పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని ,అయితే పాఠశాలలకు సంబంధించి చేసిన పనుల బిల్లులను మండల విద్యాశాఖ అధికారులకు అందజేస్తే అదనపు పైకానికి సంబంధించి నిధులు మంజూరు అవుతాయని అన్నారు. పాఠశాలలలో త్వరితగతిన పనులు పూర్తయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ నరేందర్, పి ఆర్ ఏ ఈ వాసు తదితరులు పాల్గొన్నారు.

---

# వెంకయ్యకు నివాళులర్పించిన మండల అధ్యక్షులు కాపా సుధాకర్..

తల్లాడ, ఏప్రిల్ 29 ,ప్రజా జ్యోతి :



తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నేత గణేశుల రవి తండ్రి వెంకయ్య దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు దుండేటి వీరారెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, వడ్డే రామారావు, ఉన్నారు.

---

# రఘురామరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :

మే నెల 13వ తారీకు జరుగు లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలని వైరా ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులను ఆదే శించారు. మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఖమ్మంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి,



పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాంరెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ,దుగ్గినేని శ్రీనివాసరావు, బానోత్ రామ్మూర్తి నాయక్ ,పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,

---

# తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 38,56 డివిజన్ల కార్పొరేటర్లు

ఖమ్మం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

ఈరోజు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 38,56 డివిజన్ కార్పొరేటర్లు అయిన ఆలియా షావత్ అలీ, పైడిపల్లి రోహిణి, సత్యనారాయ ణలు ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుర్గాప్ర సాద్, ఖమ్మం టౌన్ అధ్యక్షులు జావేద్,రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ,సాధు రమేష్‌రెడ్డి,మిక్కిలినేని నరేందర్, కార్పొరేటర్ కమర్తపు మురళి,ఎండి ముస్తఫా,చోటేబాబా, షేక్ అబ్దుల్ రషీద్,పాలపు వెంకటరమణ,ఖాదర్ బాబా,హుస్సేన్,ఎండి అశ్రీఫ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రజా భవన్ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)



కొద్దిమంది తన మిత్రులకు మోదీ దేశ సంపద, సహజ వనరులను కట్టబెడుతున్నారన్నారు. ఈ రాష్ట్రాన్ని లూటీ చేసిన బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపారు అన్నారు. మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఇళ్లల్లో కూర్చొని కరెంటు పోయిందని మాజీ సీఎం కేసీఆర్ వచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని దోచేసి సిగ్గులేకుండా ఇప్పుడు రాష్ట్రంలో బస్సు యాత్ర చేస్తున్నారన్నారు. ఖమ్మం జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. తాజా లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రజాభవన్లో మంత్రులు, ఎమ్మెల్యేల



సమావేశం జరిగింది. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ సాధించడంపై సమాలోచనలు చేసాం అన్నారు. ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చర్చించాం అన్నారు. త్వరలో ఖమ్మం లోక్ సభ ఎన్నికల ప్రచార సమన్వయ కమిటీని ప్రకటిస్తాం అన్నారు. జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతామని వారు అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అభ్యర్థి రఘురామిరెడ్డి పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని గణేశుల రవికి రఘురాంరెడ్డి భరోసా..

తల్లాడ, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నేత గణేశుల రవి తండ్రి వెంకయ్య ఇటీవల మృతిచెందారు. సోమవారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, చైర్మన్ మువ్వా విజయబాబు, మహిళా నాయకురాలు బేబి మద్దినేని స్వర్ణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుమారుడు గణేశుల రవిని పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రధాన నేతలంతా హాజరు కావడంతో గణేశుల రవి కుటుంబానికి ఉపశమనం కలిగింది. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల నేతలు హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వరికొల్లు రమేష్ తదితరులు ఉన్నారు.



## పేరుకు ప్రజాపాలన కొనసాగేది.. రెడ్ల పాలన

### బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :




తెలంగాణలో ప్రజా పరిపాలన పేరుతో రెడ్ల పాలన చేస్తున్నారు అని, పేరుకు ప్రజా పాలన కొనసాగేది రెడ్ల పాలన అని మట్టి ప్రసాద్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆఫీసులోని అటెండర్ నుండి మొదలుకుంటే అడ్వైజర్స్ వరకు న్యాయవ్యవస్థ నుండి మొదలుకుంటే కార్పొరేషన్ చైర్మన్ వరకు ఎమ్మెల్యేలు ఎంపీలు చివరికి ప్రభుత్వంలో పూర్తిగా రెడ్ల ఆధిపత్యమే కొనసాగుతున్నదని ఆయన ఆరోపించారు. తిరుమలాయపాలెం సమావేశంలో మాట్లాడుతూ దళితులలో మెజార్టీ కులస్తులైన మాదిగలకు మూడు ఎంపీ స్థానాల్లో ఒకటి కూడా ఇవ్వకుండా, చివరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లో కూడా మాదిగలకు స్థానం కల్పించకుండా, 17 ఎంపీ స్థానాల్లో తన రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేసి తెలంగాణాలో 52 శాతం జనాభా కలిగిన బీసీలకు తీరని అన్యాయం చేశాడని, అమలుగాని ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణలోని 93 శాతం ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని బీఎంపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ ఆరోపించారు. ఐదు శాతం జనాభా కూడా లేని తన రెడ్డి సామాజిక వర్గానికి 50 శాతానికి పైగా పదవులు ఇచ్చాడని మరి 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఎన్ని అధికార పదవులు ఇచ్చాడో బీసీ వర్గ ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనన పేరుతో బీసీలను మోసం చేయడం తప్పు, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా మంత్రులుగా, కార్పొరేషన్ చైర్మన్లు గా ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పదవులు ఇచ్చాడు లెక్కలు చెప్పాలని ఆయన విమర్శించాడు. సమన్యాయము, సామాజిక న్యాయము, ప్రజాపాలన అబద్ధాలేనని, ఆచరణలో రెడ్డి ఆధిపత్యమే అన్ని రంగాల్లో కొనసాగుతున్నదని అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కులం పేరుతో, మతం పేరుతో బీజెపి పార్టీ, ప్రాంతం పేరుతో పార్టీలు. ఈ పార్టీలు అంతా కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను తికమక చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ ఎంపీ ఎలక్షన్లో ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజాస్వామ్యం బతికించే విధంగా ప్రాథమిక హక్కులు రక్షించే విధంగా ప్రతి పౌరుడు బాధ్యత వహించి, తగిన గుణపాఠం చెప్పాల్సిందిగా డిమాండ్ చేసారు. ప్రజా పాలకులు ఒక విషయాన్ని గమనించాలి ఏకపక్షపాత ధోరణితో ప్రజాపాలన చేయవద్దు ప్రజలను అన్యాయం చేయొద్దని హితవు పలికారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :

మే 13న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మండల బిఆర్ఎస్ నాయకులు ఘనసాగుతం పలికారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా కు వస్తున్న సందర్భంగా తిరుమలాయపాలెం మండలం మాధురిపురం స్టేజి వద్ద మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై కేసీఆర్ బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ భాషబోయిన వీరన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగేశ్వరావు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఖమ్మంలో జరుగు కేసీఆర్ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున మండల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, మేడిదపల్లి మాజీ సర్పంచ్ బండ్ల విజయ, సురేష్, చంద్రుతండా మాజీ సర్పంచ్ బోడ మంచ నాయక్, రామడుగు సురేష్ రావు, ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ వాచ్య నాయక్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్మీ రవి, బానోత్ రవి, పోలేపొంగు రామచంద్ర, పాలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# న్యాయబద్ధమైన ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

## సాధారణ ఎన్నికల పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్టే




ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :

స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులు సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర ఆనంద్ మిశ్రా లతో కలిసి రాజకీయ పార్టీలు, పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కు నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇవిఎం ల ప్రిపరేషన్, గుర్తుల లోడింగ్ లలో, స్ట్రాంగ్ రూం లను తెరిచెప్పుడు పోటీచేయు అభ్యర్థులు పాల్గొనాలన్నారు. పోలింగ్ ఏజంట్ల నియామకం చేయాలన్నారు. ఎక్కడైనా, ఏ పోలింగ్ కేంద్రాల్లోనైనా ఉద్రిక్తత చోటుచేసుంటుందని సందేహం ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సువిధ యాప్, ఇఎంఎస్ పోర్టల్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ టీములు క్రియాశీలకంగా పనిచేస్తాయన్నారు.

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ల లో 1896 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. మొత్తం 1631039 మంది ఓటర్లు ఉన్నట్లు, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు వుండవన్నారు. ఓటర్లలో క్రొత్తగా చేర్పులు, తొలగింపులు వుండవన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ ఇంటింటికి చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు కేవలం సమాచారం కొరకు మాత్రమే నని, వెంట గుర్తింపు కార్డు తప్పనిసరి వెంట తీసుకెళ్లేలా ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో 35 మంది అభ్యర్థులు, నోటా తో కలిపి 36 అవుతున్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయన్నారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల కొరకు ఎన్నికల సంఘాన్ని కోరినట్లు, యూనిట్లు రాగానే, సమాచారం ఇస్తామని, మొదటి స్థాయి తనిఖీ తదుపరి ర్యా%శీ%డమైజేషన్ చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. మే 3 నుండి పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, షెడ్యూల్ ముందస్తుగా అభ్యర్థులకు తెలపనున్నట్లు ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థుల నేర చరితను దినపత్రికల్లో తప్పనిసరిగా ప్రచురించాలన్నారు. ప్రచార సంబంధ అన్ని రకాల అనుమతులకు సువిధ ద్వారా ఆన్లైన్ ద్వారా 48 గంటల ముందస్తు గా దరఖాస్తు చేయాలన్నారు. సి -విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఉల్లంఘనలపై సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల ఖర్చు విషయమై ఖాతా పుస్తకాలు నిర్వహించాలన్నారు. ఎన్నికలో 95 లక్షల ఖర్చు పరిమితి ఉన్నట్లు దీనికి లోబడి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, పార్లమెంట్ పోటీ అభ్యర్థులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే...

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి :







సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ పార్లమెంట్ అభ్యర్థి ఐదుసార్లు అసెంబ్లీకి ఎన్నికైన రామసహాయం సురేం దర్ రెడ్డి తనయుడు రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాకరవాయి, పైనంపల్లి, బీరోలు, పిండిప్రోలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఐదు నెలల కాలంలో ఆరు గారంటీల్లో నాలుగు గారెంటీలు ఇప్పటికే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంటు స్థానాల్లో అత్యధిక మెజార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ది అవుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి మళ్లీ ప్రజల ముందుకు కల్లబొల్లి మాటలు చెబుతూ వస్తున్న బిఆర్ఎస్ నాయకులను నమ్మొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, అరవింద రెడ్డి, గంధ్ర గోపాలరావు, ఎస్ కే మల్సూర్, చెన్న కృష్ణారెడ్డి, గుండా రఘురాం రెడ్డి, మట్టపల్లి చంద్రారెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరి వెంకటరెడ్డి, కొప్పుల రాంరెడ్డి, గోపోజి రవికుమార్, షేక్ జాన్ బాబు, నేతగాని వెంకన్న, కమటం లక్ష్మణ్, కట్టుకూరు శ్రీనివాస్ రెడ్డి, గూడూరు ఉపేందర్, మోరపాక నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు విక్రమ్ రెడ్డి, ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, దొడ్డ గురవయ్య, తాతా బిక్షమయ్య, దూదిమెట్ల వెంకట్, రావూరి యాకోబు రావు, జాల కిరణ్, చామకూరి నర్సయ్య, టెంకటి నాగేశ్వరరావు, చామకూరి కృష్ణమూర్తి, చామకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ చేపట్టిన

## జిల్లా కలెక్టర్,ఎన్నికల పరిశీలకులు

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

లోకసభ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గంలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ ను సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు సోమవారం చేపట్టారు. నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ చేపట్టి, 207 మంది మైక్రో అబ్జర్వర్స్ లను అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాల తనిఖీలకు

## కార్యాచరణ చేపట్టిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని పోటీచేయు అభ్యర్థుల ఖర్చు వివరాల తనిఖీలకు కార్యాచరణ చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అభ్యర్థుల వ్యయ వివరాల మొదటి తనిఖీ మే 1 న, రెండో తనిఖీ మే 6న, మూడో తనిఖీ మే 10 న చేపడతారని ఆయన అన్నారు.

తనిఖీలు పై తేదీలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నూతన కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపడతారని ఆయన అన్నారు. అభ్యర్థులు లేదా అభ్యర్థుల వ్యయ ఏజెంట్లు సంబంధిత వ్యయ రిజిష్టర్లతో పై తేదీలలో హాజరుకావాలని, లేనిచో ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టబడునని రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భయంకర అనిశ్చితి...

(మొదటి పేజి తరువాయి)

చేసిన ఘనత బిఆరెస్ ప్రభుత్వానిదని తెలిపారు... 7500 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల ధాన్యం సేకరించామన్నారు.. గోదావరి, కృష్ణమ్మ లను కర్ణాటక కు తరలించే కుట్ర జరుగుతుంటే ఇక్కడ దద్దమ్మలు ఒక్కరు మాట్లాడ లేకపోతున్నారని ఎద్దేవా చేశారు...ఖమ్మం జిల్లా కు గోదావరి ఒక్కటే జీవనదని, ఉమ్మడి జిల్లా ప్రయోజనాలకోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని కేసిఆర్ అన్నారు... రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు కావాలి తప్ప ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలు అవసరం లేదన్నారు... రాష్ట్రం లో 12 ఎంపీ సీట్లు సాధించి, కొత్త ప్రభుత్వంలో కీలకం కానున్నామని తెలిపారు... కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని, 400 సీట్లు ఆశ పెట్టుకున్న బిజేపి 200 దాటే పరిస్థితి లేదని జోస్యం చెప్పారు.. చేతకాని, చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణ కు లాభం లేదని, గోదావరి, కృష్ణా నదులను దక్కించుకోవాలంటే బిఆరెస్ తోనే సాధ్యం అన్నారు.. ఒక్కడిగా మొదలైన ప్రస్థానం తెలంగాణ తెచ్చేదాకా కొనసాగిందని, ఖమ్మం జైలులో నన్ను పెడితే ఇక్కడి వామపక్ష, విద్యార్థి సంఘాలు ఎంతో ఆదరించాయని తెలిపారు... అడ్డగోలు హామీలిచ్చి కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను దగా చేసిందని ఆగ్రహించారు... నిజమైన సంక్షేమం నందమూరి తారకరామారావు తోనే సాధ్యమైనదని, మళ్ళీ అంతటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్రంలో బిఆరెస్ ప్రభుత్వం కొనసాగించిందని చెప్పారు కేసిఆర్...





రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, రైతు భరోసా లాంటి పథకాలు ఏటుపొయినాయి అంటూ ప్రశ్నించారు.. 5ఎకరాలు దాటిన వారికి రైతు బంధు బంద్ పెడ్తున్నారని, వాళ్ళు కోటీశ్వరులైనట్లేనా అని ఎద్దేవా చేశారు... రైతు బంధు అడిగితే చెప్పులతో కొడ్తామన్నారని, రైతుల చెప్పులు ఇంకా గట్టిదనం ఎక్కువని హెచ్చరించారు.. తొమ్మిదేళ్ళు నిరంతరాయ కరంటు ఎటుపోయినట్లో, ఉస్మానియా కాలేజ్ లో నీళ్ళియ్యలేని పరిస్థితి 4నెలలలోనే దాపురించిందనారు కేసిఆర్... ఇక్కడున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వట్టి విక్రమార్కే అన్నారు... డిశంబర్ 9న 2లక్షల రుణమాఫీ అని ఇప్పుడు అగస్ట్ 15 కు వాయిదా వేశారన్నారు... రాజీనామా తో హరీష్ రావు వస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడెళ్ళారని ప్రశ్నించారు... మొన్నటి దాకా వరికోతలు ఉన్న రాష్ట్రంలో కరంటు కోతలు మొదలయ్యాయని, రాష్ట్రంలో భయంకర అనిశ్చితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు...490 అడుగుల వరకూ తెలంగాణ కు నీళ్ళిచ్చిన ఘనత బిఆరెస్ ప్రభుత్వానిదని, 510 అడుగుల నీళ్ళు సాగర్ లో ఉన్నా పంటలు ఎండపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని, నీళ్ళ మంత్రి, వ్యవసాయ మంత్రి ఏటుపోయారని ఆగ్రహించారు.. ఖమ్మం కొత్తగూడెం జిల్లాలకు రెండు మెడికల్ కాలేజీలు ఇచ్చామని, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి పోయిందని , నామా వివాద రహితుడని , ఆయన్ను గెలిపిస్తే కేంద్రమంత్రి అవుతాడని ఆశాభావం వ్యక్తం చేశారు.. యువత మరొక్క సారి ఆలోచించాలని కోరారు..

## పార్లమెంట్‌లో తెలంగాణ వాణి వినిపిస్తా... నామా

బిఆరెస్ ఎంపీలు మాత్రమే అప్పుడూ, ఇప్పుడు ప్రజల సమస్యల కోసం కొట్లాడుతారని ఖమ్మం బిఆరెస్ పార్లమెంట్ అభ్యర్థి నామా అన్నారు... తెలంగాణ ప్రయోజనాలు కాపాడలాంటే, మళ్లీ బిఆరెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు... ఖమ్మం ప్రజలు నన్ను గెలిపిస్తే, పార్లమెంట్ నాయకుడిని చేసిన ఘనత కేసీఆర్ దని ఆయన తెలిపారు... రైతులకు మేలు చేసే అనేక కార్యక్రమాలను తెలంగాణలో బిఆరెస్ ప్రభుత్వము చేసిందని, 50వేల కోట్ల నిధులను వెచ్చించి, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు... తెలంగాణ రైతులు పండించిన పంట కేంద్రం కొనకపోతే పార్లమెంట్ లో గొంతెత్తిన ఘనత బిఆరెస్ ఎంపీలదన్నారు... జిల్లా ప్రజలు మరొక్కసారి తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నామా నాగేశ్వరరావు... ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి సమావేశాన్ని జయప్రదం చేయండి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు

### బూత్ లెవెల్ సమావేశ సభ ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

మధిర , ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:

మధిర లో నేడు జరగనున్న ఖమ్మం పార్లమెంటరీ బూత్ లెవెల్ సమావేశ సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో గల శ్రీరస్తు కళ్యాణ మండపం నందు నేడు జరగబోయే పార్లమెంటరీ మధిర నియోజకవర్గ బూత్ లెవెల్ సమావేశ సభ ఏర్పాట్లను మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ స్థానంపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జరగబోయే ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి హాజరు అవుతున్నారు. కావున మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ సభ సమావేశాన్ని విజయవంతం చేయాలని అలాగే మే 13వ తేదీన జరగబోయే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణ గుప్త, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిశెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, కోట వెంకటకృష్ణ, చావలి రామరాజు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు, బొబ్బిళ్లపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



